# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**<u>పత్రికా ప్రకటన.</u>** **తేదీ.<u>24.12.2025.</u>**

**<u>రోడ్డు ప్రమాద (హిట్ & రన్)కేసులలో బాధితులకు ఊరట</u>**

సుప్రీం కోర్ట్ ఆదేశాల మేరకు హిట్ అండ్ రన్ ప్రమాద బాధితులకు నష్టపరిహారం అందేలాగా చేయడంలో కీలకంగా వ్యవహరించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు.

ఇప్పటి వరకు మొత్తం 238 కేసులలో 247 మంది బాధితులకు 2 కోట్ల రూపాయలు నష్ట పరిహారం అందజేయడంలో కృషి చేసిన అధికారులను మరియు సిబ్బందిని అభినంధించిన పోలీసు కమిషనర్ గారు

వీరిలో రోడ్డు ప్రమాదం మరణించిన 51 కుటుంబాలకు 2 లక్షల చొప్పున, గాయపడిన 196 మందికి 50 వేల రూపాయల చొప్పున అందజేత.

అతని పేరు Md.ఫారుక్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, పొట్ట చేత పట్టుకుని కుటుంభ సభ్యులతో గుంటూరు జిల్లా తాడేపల్లి వచ్చి నూడుల్స్ బండి పెట్టుకుని జీవిస్తూ ది 09.06.2024 వ తేదిన భార్యని తీసుకుని విజయవాడ సరుకుల కోసం వచ్చి తిరిగి వెళ్ళుచుండగా గుర్తు తెలియని వాహనం వచ్చి గుద్దుట వలన అతని భార్య రోడ్ మీద పడి దెబ్బలు తగిలి ఆసుపత్రి లో చికిత్స పొందుచు చనిపోయింది. Md.ఫారుక్ కి భాష రాదు. కానీ మన పోలీసు కమిషనర్ గారి ఉత్తర్వుల మేర ఫారూక్ కు ఫోన్ చేసి నష్టపరిహారం Rs.2,00,000/- వస్తాయని చెప్పి అయన బ్రతుకు తెరువు కోసం నెల్లూరులో ఉన్న అక్కడి తహసిల్దార్ గారితో మాట్లాడి సంబందిత పత్రాలను వారికీ పంపి వారి నుండి క్లెయిమ్స్ ఎంక్వయిరీ ఆఫీసర్ వారికీ వారి నుండి జిల్లా కలెక్టర్ గారికి పంపి వారినుండి GIC, ముంబై వారికీ పంపి త్వరితకాలంలోనే వారికీ నష్టపరిహారం Rs.2,00,000/- వారి బ్యాంకు ఎకౌంటు కి మంజూరు చేయించినారు. ఈ కేసు ఒక ఉదాహరణ మాత్రమే, ఇలాంటి కేసులు సుమారు 50 కేసులు ఉన్నాయి.

ఈ క్రమంలో ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ నందు ఇప్పటి వరకు **51** హిట్ అండ్ రన్ కేసుల్లో చనిపోయిన వారి న్యాయపరమైన వారసులకు Rs.**1,02,00,000/-** లను మరియు **187** కేసులలో బలమైన దెబ్బలు తగిలిన **196** మంది భాదితులకు Rs.**98,00,000/-** లను మొత్తంగా **Rs.2,00,00,000/-** లను మంజూరు చేయించి భాధితులకు అండగా నిలిచిన పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లోనే ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ ను ప్రధమ స్థానంలో ఉంచారు.

రోడ్డు ప్రమాదాల్లో నిందితుడుని గుర్తించలేని హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు సుప్రీంకోర్ట్ ఉత్తర్వుల మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో GIC వారి ద్వార నష్ట పరిహారం అందిస్తోంది. బాధిత కుటుంబాలకు న్యాయం చేకూర్చే దిశగా

పోలీస్ మరియు రెవెన్యూ శాఖల సమన్వయంతో పరిహార దరఖాస్తులను వేగంగా పరిష్కరిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, అవసరమైన పత్రాలను సేకరించిన అనంతరం హిట్ అండ్ రన్ పథకం కింద బాధితులకు ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నారు. ఈ ప్రక్రియను సులభతరం చేయడానికి ప్రత్యేకంగా అధికారులు పర్యవేక్షణ చేపట్టారు.

ఇప్పటివరకు అనేక మరణాలు మరియు గాయాల కేసుల్లో పరిహారం బాధితులకు అందజేయడం జరిగింది. మిగిలిన కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాద బాధిత కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ఈ పథకం ఎంతో దోహదపడుతోందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. హిట్ అండ్ రన్ కేసుల్లో ఎవరూ నిర్లక్ష్యానికి గురికాకుండా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని పోలీస్ అధికారులు స్పష్టం చేశారు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు హిట్ అండ్ రన్ కేసుల్లో ప్రాణనష్టం సంభవించిన కేసుల్లో వారి ఆప్తులను కోల్పోయిన కుటుంబాలు ఆర్థికంగా కుదేలుకాకుండా ప్రభుత్వం అండగా నిలుస్తుందని సీఎం గారు స్పష్టం చేశారు. అలాగే గాయపడిన బాధితులకు కూడా తగిన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ చర్యల ఫలితంగా ఇప్పటికే అనేక కేసుల్లో బాధిత కుటుంబాలకు పరిహారం నేరుగా అందజేయడం జరిగింది.

ఈ క్రతువు లో కీలక మైన పాత్ర పోషించిన ట్రాఫిక్ డి.సి.పి. శ్రీమతి షరీన్ బేగం ఐ.పి.ఎస్.గారు  ట్రాఫిక్ ఏ.సి.పి. శ్రీ పి.రామచంద్రరావు గారు,  హెడ్ కానిస్టేబుల్ 4228 శ్రీ ఎన్.వి.శ్రీనివాసరావు  మరియు పోలీసు కానిస్టేబుల్ 3545 శ్రీ వి.లీల సాయి కిరణ్ లను ప్రశంసా పత్రాలతో నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

* * *